తెలంగాణ భవన్‌లో జరిగిన హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకుల సమావేశం సందర్భంగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను కలిసిన గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకుడు ఆనంద్‌కుమార్‌గౌడ్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గడ్డం శ్రీనివాస్ యాదవ్. – అబిడ్స్, జనవరి 20

కేసీఆర్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

■ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

బీఆర్ఎస్ కార్యాలయంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

కాచిగూడ, జనవరి 20 : పేద ప్రజల కోసం మాజీ సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన అనేక సంక్షేమ పథకాలను నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో కాచిగూడ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో సికింద్రాబాద్ పార్లమెంట్ సీటును అత్యధిక మెజార్టీతో కైవసం చేసుకోనేలా ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను చిత్తుగా ఓడించి, బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించేలా కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పతకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అంబర్‌పేట కార్పొరేటర్, ఎర్ర భీష్మాదేవ్, లింగరావు, ఆర్.కె. బాబు, భరత్ ముదిరాజ్, కాలేరు రామకృష్ణ, రాజన్, కాలేరు రాజు, పట్లూరి సతీశ్, నర్సింగ్ ముదిరాజ్ పాల్గొన్నారు.

‘ రజకుల సంక్షేమానికి కేంద్రం కట్టుబడి ఉన్నది ’

ధోబీ ఘాట్‌లో పవర్‌బోర్‌ను ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, ఎంపీ లక్ష్మణ్

చిక్కడపల్లి/ కవాడిగూడ, జనవరి 20 : రజకుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని, వారి కోసం విశ్వకర్మయోజన పథకం కింద రుణాలు ఇవ్వనుందని కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం కవాడిగూడ డివిజన్‌లోని లోయర్ ట్యాంక్ బండ్‌లోని బుద్ధ పూర్ణిమ ధోబీఘాట్ వద్ద, మోతీలాల్‌నగర్‌లో రూ. 12 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన పవర్ బోర్‌ను ఆయన రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే.లక్ష్మణ్, కవాడిగూడ కార్పొరేటర్ గోడ్పల రచనశ్రీలతో కలిసి ప్రారంభించారు. రజక (ధోబీ) అభివృద్ధి సంస్థ చైర్మన్ బొమ్మరాజు కృష్ణమూర్తి, వైస్ చైర్మన్, గ్రేటర్ హైదరాబాద్ చైర్మన్ ఎం. నర్సింహ రజక, గ్రేటర్ ప్రధాన కార్యదర్శులు చంద్రమోహన్, పి. కృష్ణ, నాయకులు రాజేశ్, ఎ. అశోక్, ధోబీఘాట్ అధ్యక్షుడు కే. రమేశ్, ప్రధాన కార్యదర్శి పి. సత్యనారాయణ, సెక్రెటరీ సత్యనారాయణ పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ ప్రారంభం..

గాంధీనగర్ డివిజన్ అశోక్‌నగర్‌లో రూ. 65 లక్షలతో నిర్మించిన అశోక్‌నగర్ కల్చరల్, వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్‌ను శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి హాజరై రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్, కార్పొరేటర్ ఎ.పావని కుమార్‌తో కలిసి ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యప్రకాశ్, హిమాయత్‌నగర్ తహసీల్దార్ డి.సంధ్యారాణి, డీఎంసీ తిప్పర్తి యాదయ్య, బీజేపీవైపూర్వ అధ్యక్షుడు ఎ.వినయ్‌కుమార్, బీజేపీ నాయకులు పూస రాజు, రమేశ్ రామ్, రత్న సాయిచంద్,అశోక్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రామ్మూర్తి, కార్యదర్శి సూర్యప్రకాశ్, పద్మావతి, రమేశ్, ఐఎస్ఎన్ మూర్తి, రమేశ్, నాగలక్ష్మి, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఇథనాల్ పాలసీ అమలు చేయడం అప్రజాస్వామికం

చిక్కడపల్లి, జనవరి 20 : ప్రజలతో చర్చించకుండా ఇథనాట్ పాలసీ అమలు చేయడం అప్రజాస్వామికమని ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. ప్రజల కోసం శాస్త్రవేత్తలు, టీపీఎస్‌కే ఆధ్వర్యంలో శనివారం సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ‘ ఆహార పంటలతో ఇథనాల్ ఇంధనం, సాధ్యత, శాస్త్రీయత’ పై సెమినార్‌ను నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ బాబురావు, డాక్టర్ అహ్మద్ ఖాన్, డాక్టర్ వెంకట్ రెడ్డి , భారత ప్రభుత్వ మాజీ కార్యదర్శి డాక్టర్ ఈఏఎస్ శర్మ ఆన్‌లైన్‌లో ప్రసంగించారు. ప్రొఫెసర్లు శ్రీనివాసులు, నాగేశ్వరరావు మాట్లాడారు.

మత్స్య సొసైటీల్లో ఇతరులకు సభ్యత్వం ఇవ్వొద్దు

కవాడిగూడ, జనవరి 20 : మత్స్య సొసైటీల్లో ఇతర కులాలకు సభ్యత్వం ఇవ్వకూడదని తెలంగాణ గంగపుత్ర మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.కే. ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఇందిరాపార్క్ ధర్నా చౌక్‌లో ‘గంగపుత్ర గోస’ పేరుతో నిర్వహించిన ధర్నాలో ప్రసాద్ మాట్లాడారు. మహాసభ గౌరవాధ్యక్షుడు వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి పిల్లి వంశీకృష్ణ, బీజాల శ్రీనివాస్, ఎం. స్వరూప పాల్గొన్నారు.

దివ్యాంగుల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్తా..

సమావేశంలోమాట్లాడుతున్న ప్రొఫెసర్ కోదండరాం

చిక్కడపల్లి, జనవరి 20 : దివ్యాంగుల సమస్యలను మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా చూస్తానని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎం.కోదండరాం అన్నారు. ఆల్ ఇండియా డిసేబుల్డ్ రైట్స్ ఫోరం ఆధ్వర్యంలో శనివారం సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ‘ నూతన ప్రభుత్వం – వికలాంగుల అభివృద్ధి ’ పై రౌండ్ టేబుల్ సమావేశంను ను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కోదండరాం మాట్లాడుతూ.. సౌకర్యాలు, హక్కులు ఎదగడానికి మెట్లు అని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అధ్యక్షుడు కొల్లి నాగేశ్వర రావు మాట్లాడుతూ.. దివ్యాంగుల హక్కుల చట్టాలను పూర్తిగా రాష్ట్రంలో అమలు చేయాలన్నారు. పెంచిన రూ.6000ల పెన్షన్‌ను 1 నుంచి 5వ తేదీ లోపు బ్యాంక్ అకౌంట్‌లో వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జనసమితి నాయకుడు అంబటి శ్రీనివాస్, పీఓడబ్ల్యూ రూన్సీ, ప్రపుల్‌రాంరెడ్డి, ఎస్.యాదగిరి,సుబ్బారావు, దివ్యాంగుల సంఘం నాయకులు సంది శ్రీనివాస్, నర్సింహ, రవీందర్, పి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలను పకడ్బందీగా అమలు చేస్తాం

గౌరీ సతీశ్, టీపీసీసీ అధికార ప్రతినిధి

అబిడ్స్, జనవరి 20 : తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలను పకడ్బందీగా అమలు చేసేందుకు తమ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీశ్ పేర్కొన్నారు. నాంపల్లిలో విలేకరుల సమావేశంలో గౌరీ సతీశ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల మేరకు ఒక్కొక్కటి నెరవేరుస్తూ వస్తుందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 100 రోజులలోపు ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని, ఇప్పటికే తమ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారని తెలిపారు. ప్రధానంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రజా పాలన ద్వారా అందిన దరఖాస్తులను డేటా ఎంట్రీ పూర్తి చేయడం జరిగిందని అర్హులను లబ్ధిదారులుగా ప్రకటిస్తారని తెలిపారు.

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే విజయం

తెలంగాణ భవన్‌లో మాట్లాడుతున్న కార్వాన్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి మిత్రకృష్ణ, నాయకులు శేఖర్ రెడ్డి, అరుణ్ కుమార్

కార్వాన్, జనవరి 20 : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ తెలంగాణలో అత్యధిక స్థానాలు సాధించి సత్తా చాటుకుంటుందని కార్వాన్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి మిత్రకృష్ణ అన్నారు. ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ భవన్‌లో నిర్వహించిన సమావేశానికి మిత్రకృష్ణ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శేఖర్ రెడ్డి, అరుణ్ కుమార్, నాయకులతో కలిసి ఆయన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిత్ర కృష్ణ మాట్లాడుతూ.. గ్రేటర్ హైదరాబాద్‌లో బీఆర్ఎస్ విజయం సాధించడంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా సత్తా చాటుతుందని ధీమా వ్యక్తం చేశారు.

ఆటో డ్రైవర్లకు నూతన యూనిఫాం అందజేత

మెహిదీపట్నంలోని ప్రధాన బస్‌స్టాపు వద్ద ఆటో డ్రైవర్లకు శనివారం తెలంగాణ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దయానంద్, ప్రధాన కార్యదర్శి ఖాలిద్, దీపక్ సింగ్ ఉచితంగా యూనిఫాం అందజేశారు. – మెహిదీపట్నం / కార్వాన్, జనవరి 20

వడ్డెర సంఘం.. జాతీయ అధ్యక్షుడిగా రమేశ్ మంజల్కర్

అఖిల భారత వడ్డెర సంఘం యువజన విభాగం జాతీయ అధ్యక్షుడిగా రమేశ్ మంజల్కర్‌ను నియమించినట్లు ఆ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గుంజ శ్రీనివాస్ అన్నారు. బషీర్‌బాగ్‌లో జరిగిన కార్యక్రమంలో రమేశ్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. వేముల లక్ష్మణ్, వి.తిరుమలదేవి, రేణుక, జి.వి. నారాయణ, పిట్ల మల్లేశ్, రూప, మహేశ్వరి, ఆర్.గిరిబాబు పాల్గొన్నారు. – రవీంద్రభారతి, జనవరి 20

■ కల్లుగీత కార్మికులకు సేఫ్టీ మోకులు ఇవ్వాలి

మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎం.వి.రమణ, వెంకటేశ్వర్లు

చిక్కడపల్లి, జనవరి 20 : కల్లుగీత కార్మికుల ప్రమాద నివారణ చర్యలు చేపట్టి సేఫ్టీ మోకులు ఇవ్వాలని కల్లుగీత కార్మికులు సంఘం అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఎం.వి. రమణ, బెల్లకొండ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శనివారం మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..బ్రతుకుతెరువు కోసం ప్రమాదకరమైన కల్లుగీత వృత్తి చేస్తున్న వారిలో ప్రమాదాలతో చనిపోతున్నారని, వందలాది మంది కాళ్లు చేతులు విరిగి మంచాన పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. 16 అంశాలతో కూడిన మంత్రికి వినతి పత్రం ఇవ్వగా.. మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకట నరసయ్య, కృష్ణస్వామి గౌడ్, సుధాకర్ గౌడ్, ఆంజనేయులు, హరిచరణ్ గౌడ్,ప్రేమ్ దాస్ గౌడ్ పాల్గొన్నారు.

నేటి బాలలే.. భావి భారత పౌరులు

నేటి బాలలే రేపటి పౌరులని పర్యావరణ, అటవీ సైన్స్ టెక్నాలజీ ముఖ్య కార్యదర్శి ఎ.వాణి ప్రసాద్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్ రోనాల్డ్ రాస్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సీనియర్ సోషల్ సైంటిస్ట్ ప్రసన్నకుమార్ అన్నారు. స్వచ్ఛ్ భారత్ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు కృతజ్ఞతలు తెలుపుతూ.. రవీంద్రభారతిలోని మెయిన్‌హాల్‌లో ఐటీసీ వావ్ సంస్థ ఆధ్వర్యంలో అవార్డులు అందజేశారు. పాఠశాలలను గుర్తించి వెల్‌బీయింగ్ అవుట్ ఆఫ్ వేస్ట్ ఇంటర్‌స్కూల్ రీసైక్లింగ్ చాంపియన్ షిప్ అవార్డు కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, న్యూ ఢిల్లీలో జరిగిన కార్యక్రమాల్లో 10 వేల పాఠశాలలకు ప్రాతినిధ్యం వహిస్తున్న 10 లక్షల మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఐటీసీ లిమిటెడ్ పేపర్ బోర్డు ఎగ్జిక్యూటివ్ వాజ్‌రాజ్ కులకర్ణి పాల్గొన్నారు. – రవీంద్రభారతి, జనవరి 20

22న వాసవి సేవా సమితి సేవా కార్యక్రమాలు

సమావేశంలో మాట్లాడుతున్న వాసవి సేవా సమితి ప్రతినిధులు

ముషీరాబాద్, జనవరి 20 : అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రాణప్రతిష్ఠ మహోత్సవాన్ని పురస్కరించుకొని వాసవి సేవా సమితి రాంనగర్ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 22న ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సమితి కన్వీనర్ కొసనగొట్టు రాజశేఖర్‌గుప్త, అధ్యక్షుడు వాడకట్టు రాజు తెలిపారు. శనివారం రాంనగర్‌లో వారు మాట్లాడుతూ.. సోమవారం ఉదయం రాంనగర్ చౌరస్తాలో గో, గణపతి పూజ, అన్నదానం నిర్వహించనున్నట్లు చెప్పారు. చల్లా శివకుమార్, బుక్కా రమేశ్, నేతి సత్యనారాయణ, శ్రీనివాస్‌గుప్త, సత్యనారాయణ పాల్గొన్నారు.

27న ఫణిభార్గవ్ జయంతి సభ

ముషీరాబాద్, జనవరి 20 : కళానిలయం సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో 27న విద్యార్థి నాయకుడు ఫణిభార్గవ్ జయంతి సభ నిర్వహించనున్నట్లు సంస్థ నిర్వాహకులు శనివారం ప్రకటనలో తెలిపారు. వివిధ రంగాల ప్రముఖులు, జర్నలిస్టులకు పురస్కారాలు ప్రదానం చేయనున్నట్లు, ముఖ్య అతిథిగా ప్రముఖ సంపాదకుడు కె. రామచంద్రమూర్తి విచ్చేయనున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేయడంతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఎగ్జిబిషన్‌లో అయోధ్య రామమందర ప్రదర్శన



రామమందిర నమూనాతో తయారు చేసిన కారుతో సుధాకర్ యాదవ్

అబిడ్స్, జనవరి 20 : అయోధ్య రామమందిర నమూనాతో తయారు చేసిన కారును నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో శనివారం ప్రదర్శనకు ఉంచారు. బహదూర్‌పురకు చెందిన సుధాకర్ యాదవ్, సుధా కార్స్ మ్యూజియంను ఏర్పాటు చేశారు. సబ్జెక్ట్‌తో కూడిన కార్లను తయారు చేసి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డును సాధించారు. ప్రదర్శనను దైవజ్ఞ శర్మ, ఎగ్జిబిషన్ సొసైటీ ఉపాధ్యక్షుడు వనం సత్యేందర్, సెక్రటరీ హనుమంతరావు, జాయింట్ సెక్రటరీ చంద్రజిత్ సింగ్, కోశాధికారి ఏనుగుల రాజేందర్ కుమార్ తో కలిసి నిర్వాహకుడు సుధాకర్ యాదవ్ ప్రారంభించారు.

నుమాయిష్‌లో వీకెండ్ సందడి..

నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో కొనసాగుతున్న అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనలో వీకెండ్ సందడి చోటు చేసుకున్నది. సందర్శకులకు ఏ విధమైన ఇబ్బందులు తలెత్తకుండా సొసైటీ ఉపాధ్యక్షుడు వనం సత్యేందర్, కార్యదర్శి హనుమంతరావు, జాయింట్ సెక్రటరీ చంద్రజిత్ సింగ్, కోశాధికారి ఏనుగుల రాజేందర్ కుమార్, సభ్యులు చర్యలు తీసుకున్నారు.

అలరించిన హిందీ నాటకం

తెలుగు యూనివర్సిటీ : కర్టెన్ కాల్ థియేటర్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం ఆబిడ్స్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్తు హాలులో నవ్విస్తూ నిజాన్ని చాటి చెప్పిన పెట్రోమాక్స్ పంచాయత్ హిందీ నాటకం నవ్విస్తూ సందేశాన్ని పంచింది. ఫణీశ్వర్నాథ్ రేణు మూల కథాంశానికి డాక్టర్ వెంకట్ గోవాడ నాటకీకరణ చేశారు. సంతోష్ సురభి దర్శత్వంలో కళాకారులు గ్రామీణ జీవన శైలిలో నటించారు.

సీతారాముల కల్యాణం

అయోధ్యలో బాల రామయ్య ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా లతామా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో చాంద్రాయణగుట్ట కేశవగిరి శ్రీ రామలయంలో శనివారం శ్రీ సీతారాముల కల్యాణాన్ని నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్ని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాత్మిక వేత్త మాధవీలత కొంపెల్ల పాల్గొన్నారు. – చాంద్రాయణగుట్ట, జనవరి 20

వివేకానంద సేవా పురస్కారాలు అందజేత

స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని నవ భారతి నిర్మాణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంజినీర్, తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పడిగ ఉజ్వల్ చందర్, లాల్ దర్వాజ మహంకాళి ఆలయ ప్రాంత నివాసి పోసాని సుధాకర్‌లకు స్వామి వివేకానంద సేవా పురస్కార్ – 2024ను ప్రదానం చేశారు. శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్, ఎమ్మెల్సీ బుగ్గారావు, సినీనటుడు, మాజీ మంత్రి బాబుమోహన్ పురస్కారం అందజేశారని తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖా అధ్యక్షుడు డాక్టర్ రాజ్‌నారాయణ్ ముదిరాజ్, నవభారత నిర్మాణ ఫౌండేషన్ అధ్యక్షుడు బత్తుల హేమంత్ తెలిపారు. – అబిడ్స్/ కవాడిగూడ, జనవరి 20

ముగిసిన ‘స్ప్లాష్ - 2024 ’ ఉత్సవాలు

స్ప్లాష్ ముగింపు వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

కాచిగూడ, జనవరి 20 : విద్యార్థులు కొత్త ఆలోచనలతో అద్భుత విజయాలు సాధించవచ్చని ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ అధినేత ఎస్.సాయిసునీల్ అన్నారు. కాచిగూడ బద్రుక పీజీ కళాశాల(ఎంబీఏ)ఆధ్వర్యంలో ప్రారంభమైన ‘స్ప్లాష్–2024 ముగింపు వేడుకలు శనివారం ముగిశాయి. ఫ్యాషన్‌షో, డాన్స్, స్ప్లాష్ రేస్, క్విజ్ , యంగ్ మేనేజర్ పోటీల్లో విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ఈ కార్యక్రమంలో ట్యాక్స్ డైరెక్టర్ శ్రీధర్, బద్రుక కళాశాల కార్యదర్శి శ్రీ కిషన్‌బద్రుక, పీజీ కళాశాల డైరెక్టర్ రాజశేఖర్‌రెడ్డి, స్ప్లాష్ కన్వీనర్ డాక్టర్ ఎం.రాజేశ్వరి పాల్గొన్నారు.

దేవాదాయ శాఖను రద్దు చేయాలి

ధర్నాచౌక్‌లో ధర్నా చేస్తున్న భారత్ నేషనలిస్టు ఫోరం ప్రతినిధులు

కవాడిగూడ, జనవరి 20 : దేవాదాయ శాఖను రద్దు చేయాలని భారత్ నేషనలిస్టు ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు రాజు కొత్త కోట ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఇందిరాపార్క్ ధర్నాచౌక్‌లో ధర్నా నిర్వహించారు. భక్తుల విరాళాల నుంచి 34 శాతం పన్నుల రూపంలో ప్రభుత్వం తీసుకోవడం సమంజసం కాదన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరం అధ్యక్షుడు రాంబాబు ద్యాస, కార్యదర్శి వంశీకృష్ణ నాయకులు మల్లికార్జున్, మాతా శివ పార్వతి పాల్గొన్నారు.

న్యాయ విద్యార్థులు ఆదర్శంగా ఉండాలి

చిక్కడపల్లి, జనవరి 20 : న్యాయ విద్యార్థులు ఆదర్శంగా ఉంటూ.. ఉత్తమ న్యాయవాదులు, జడ్జీలుగా స్థిరపడాలని వక్తలు పేర్కొన్నారు. బాగ్ లింగంపల్లిలోని డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ న్యాయ కళాశాలలో శనివారం ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన హైకోర్టు అడ్వకేట్ ఎం.బాలకృష్ణరెడ్డి మాట్లాడుతూ.. మానసిక, శారీక వికాసంతో విద్యార్థులు విజయాలు సాధిస్తారని సూచించారు. ఓయూ డీన్ విజయలక్ష్మి మాట్లాడుతూ.. విద్యార్థులు సమయం విలువ గుర్తించి రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థల చైర్మన్ వివేక్ వెంకట స్వామి, సెక్రటరీ వినోద్, కరస్పాండెంట్ డాక్టర్ సరోజ, డాక్టర్ సి.విద్యాదిల్‌భట్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సృజన, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న హైకోర్టు అడ్వకేట్ ఎం.బాలకృష్ణరెడ్డి

ఐఎన్‌టీయూసీ అనుబంధ సంఘంగా గుర్తించడం హర్షణీయం

సుల్తాన్‌బజార్, జనవరి 20 : తెలంగాణ వైద్య ప్రజారోగ్య ఎంప్లాయిస్ యూనియన్(హెచ్–1)ను ఐఎన్‌టీయూసీ అనుబంధ సంఘంగా గుర్తించడంతో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కర్నాటి సాయిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. శనివారం నాంపల్లిలోని గాంధీభవన్‌లో ఐఎన్‌టీ యూసీ జాతీయ ప్రధనా కార్యదర్శి కేకే తివారీ, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సేవాదళ్ అధ్యక్షుడు, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ నుంచి సర్టిఫికేట్‌ను అందుకున్నారు. యూనియన్ రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షుడు కొండా పురుషోత్తంరెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడు జి.రాజశేఖర్, కోశాధికారి శివకుమార్ పాల్గొన్నారు.

వీరశైవ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలి

రవీంద్రభారతి, జనవరి 20 : ప్రభుత్వ వీరశైవ లింగాయత్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి బడ్జెట్ కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. శనివారం రవీంద్రభారతి లోని మెయిన్‌హాల్‌లో రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం దశాబ్ది ఉత్సవాలు, వీరశైవ క్యాలెండర్, డైరీ అవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్.కృష్ణయ్య, జహీరాబాద్ బీఆర్ఎస్ ఎం.పి. బీబీ పాటిల్ విచ్చేసి వీరశైవ కులదైవం బసవేశ్వరుడి చిత్ర పటానికి పూల మాల వేసి క్యాలెండర్,డైరీ ఆవిష్కరించారు. ప్రొఫెసర్ కోదండరామ్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ కృష్ణ పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instruction of my client **SMT. KIRTI DADHICH W/o. DILIP DADHICH** & Other, R/o. 10-2-318/ 1/97/2, Feroz Gandhi Nagar, Vijaya Nagar Colony, Hyderabad,, Telangana State has entered into an Agreement of Sale, with Owner **SRI. DEEPANSH JAIN S/o. SRI. VIKAS CHAND JAIN,** R/o. 21-1-600, Rikab Gunj, Near High Court, Charminar, Hyderabad, to Purchase the Property Portion of Lands lying and forming part of Survey No. 217, admeasuring and comprising on an area of Acres 1-00 Guntas Out of Acres 5-10 Guntas, Situated at Pedda Shahpur Village & Gram Panchayat, Shamshabad Mandal, Ranga Reddy District, Telangana State and paid Substantial Amount towards the advance, If anyone has claim, objection or whatsoever on the said property please contact within 15 days from this notice date, on the above mentioned address, if not my client will enter into sale deed and if any objection arise from anyone or his legal heirs it will stand null and void.

Sd/- **ATIQ UR RAHMAN** B.A. L.L.B.. Adovcate, Regd. No. A P/2221/2011 (Govt. of A.P.. Hyd) Bar Counsel of the State of A.P.. Hyd. # 10-2-317 Vijayanagar Colony, Hyd-500 057 Cell: 9652854897

Place: Hyderabad